నిబంధనలు పాటించాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 19 : నిర్మల్ జిల్లాలో వ్యాపార, వాణిజ్య సముదాయాల యజమానులు ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించాలని అగ్నిమాపక శాఖాధికారి జయంత్‌రామ్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు షాపింగ్ మాల్స్, దుకాణాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ

కుంటాల, ఏప్రిల్ 19 : కుంటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న సూరపు సాయన్న ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉద్యోగిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు జామ్ గురుకులంలో ప్రవేశ పరీక్ష

సారంగాపూర్, ఏప్రిల్ 19: మండలంలోని జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో ఆదివారం బీఎల్‌వీ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రమాకళ్యాణి తెలిపారు. పరీక్షా కేంద్రంలో 241 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశామని, సకాలంలో పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కుంటాల, ఏప్రిల్ 19: పెంచికల్‌పాడ్‌లో బీఆర్‌ఎస్ మండల నాయకుడు అవదూత్ చంద్రకాంత్ సోదరుడు సుదర్శన్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్, కిష్టయ్య, ప్రసాద్ ఉన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మర్సుకోల జ్ఞానేశ్వర్

ఉట్నూర్, మార్చి 19 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉట్నూర్‌కు చెందిన మర్సుకోల జ్ఞానేశ్వర్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనకు ఈ పదవి అందించిన కార్యవర్గానికి, జిల్లా అధ్యక్షుడు బొడ్డు రామేశ్వర్, రాష్ట్ర నాయకుడు ఆత్రం భుజంగ్‌రావ్, నాయకులు వెడ్మ శ్యాంరావ్, ధర్మారావ్, బలిరాం, గంగారాం, జ్యోతిరాం, యాదవ్‌రావ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జైనథ్, ఏప్రిల్ 19 : మండలంలోని భోరజ్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు అదనపు అసిస్టెంట్ ఇంజినీర్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

పేద కుటుంబానికి ఉపాధ్యాయుల చేయూత

నార్నూర్, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలోని జీన్‌గూడ గ్రామానికి చెందిన గాయక్వాడ్ సుభాష్ వడదెబ్బతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి జడ్పీఎస్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ ఆ కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు గాయక్వాడ్ నందిని, కార్తీక్ తమ పాఠశాల చదువుకుంటున్నారని, గురువారం వడదెబ్బతో తండ్రి సుభాష్ మృతి చెందిన విషయాన్ని గమనించి ఉపాధ్యాయులందరూ కలిసి ఆ కుటుంబానికి రూ.5,200ల తోపాటు 25కిలోల బియ్యం అందజేశామని తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలి

ఎదులాపురం, ఏప్రిల్ 19 : రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని పీవైఎల్ రాష్ట్ర నాయకుడు ఆత్రం వినోద్‌కుమార్ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం చించుఘాట్ గ్రామానికి చెందిన గేడం చంద్రబాన్ రెండు నెలలుగా రెండు కిడ్నీలు పని చేయడం లేదు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న గేడం చంద్రబాన్‌కు రక్తం తక్కువగా ఉందని వైద్యులు సూచించడంతో శుక్రవారం పీవైఎల్ నాయకుడు ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో రహటే గజనాథ్, సాయికుమార్, కుమ్ర అశోక్, నాయకులు రాము, రాజు, కృష్ణ, గణేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

వృథాగా భగీరథ నీరు

పంట పొలాలకు పారుతున్న భగీరథ నీరు

ఉట్నూర్‌లోని ఆర్డీవో కార్యాలయం వద్ద మిషన్ భగీరథ నీటి ట్యాంకు నుంచి నీరు వృథాగా పంట పొలాలకు చేరుతున్నది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా లీకేజీలు సరి చేయకుండా ప్రజలకు అందించాల్సిన నీరు వృథాగా పంట పొలాలకు చేరుతున్నది. గ్రామీణ నీటి సరఫరా అధికారుల కార్యాలయం కూడా అక్కడే ఉంది. అయినా చూడనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. నీరు వృథా చేయకుండా సమయానికి అవసరాలకు సరిపడే విధంగా నీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు. –ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 19

ఖత్‌గాంకు గుంతల దారే దిక్కు

భైంసా నుంచి ఖత్‌గాం మీదుగా కామోల్ వెళ్లే రోడ్డు వరకు మట్టి రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. చిన్న వర్షం కురిసిన రాకపోకలు సాగని పరిస్థితి. అత్యవసర సమయంలో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ఈ విషయంపై ఖత్‌గాం గ్రామస్తులు ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు విన్నవించినా సమస్యను పరిష్కరించడం లేదు. -భైంసాటౌన్, ఏప్రిల్ 19

ఖత్‌గాం మీదుగా కామోల్ వెళ్లేందుకు గుంతలమయంగా మట్టి రహదారి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏవో రాజశేఖర్‌రెడ్డి

సారంగాపూర్, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఏవో రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో సలీం, మార్కెట్ సెక్రటరీ మాధవ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రచార రథం ప్రారంభం

బీఆర్‌ఎస్ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

బోథ్, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదేశాల మేరకు శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ ప్రచార రథాన్ని ప్రారంభించారు. బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఫలాల గురించి వివరించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, ఆత్మచైర్మన్ సుభాష్, ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు భీమ బుచ్చన్న, మండల నాయకుడు ద్యాగల నారాయణ, బీసీ పట్టణాధ్యక్షుడు ఎస్‌వీ రమణ, రామారావ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

మురళీధర్ రెడ్డిని సన్మానిస్తున్న డీఈవో, పీఆర్టీయూ నాయకులు

భైంసా, ఏప్రిల్ 19 : విద్యాశాఖలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి పీఆర్టీయూ టీఎస్ సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు అన్నారు. శుక్రవారం మాటేగాం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎన్ మురళీధర్ రెడ్డి ఉద్యోగ విరమణ పొందడంతో సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నాలుగు డీఏల మంజూరు, పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణ రావు, ఎంఈవో సుభాష్, పద్మ, పీఆర్టీయూ నాయకులు గజ్జారాం, గోపాల్, మల్లారెడ్డి, నర్సయ్య, రమేశ్ పాల్గొన్నారు.

సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు దుర్గం నూతన్ కుమార్

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 19 : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 21వ తేదీన నిర్మల్‌లో నిర్వహించే సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆపార్టీ నాయకుడు దుర్గం నూతన్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు నర్సింగ్‌రావు, అడివయ్య హాజరుకానున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించేందుకు ఐక్య కూటమి బలపడాలని కోరుతూ ప్రజలను, కార్మికులను చైతన్యం చేయడానికి ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో నాయకులు పోశెట్టి, సాయికిరణ్ పాల్గొన్నారు.

మోసం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న హోంగార్డుపై కేసు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 19: మోసం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న హోంగార్డుపై కేసు నమోదు చేసినట్లు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న షమీ ఉల్లాఖాన్ అలియాస్ షకీల్ హోమ్ పట్టణంలో పలువురితో పరిచయాలు పెంచుకొని తక్కువ ధరకు భవన నిర్మాణానికి సంబంధించిన సామగ్రి సిమెంట్, ఇసుక, ఇటుక, స్టీల్ ఇప్పిస్తానని నమ్మించి పలువురి వద్ద నుంచి ఫోన్‌పే, నగదు రూపంలో లక్షలు తీసుకొని సామగ్రి ఇవ్వకుండా తప్పించుకుంటున్నాడు. ఎవరైనా అడిగితే బెదిరింపులకు పాల్పడ్డాడు. ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బీటెక్ విద్యార్థి 'అజయ్' కి కన్నీటి వీడ్కోలు

కుభీర్, ఏప్రిల్ 19 : హైదరాబాద్‌లో ఆటోలో కళాశాలకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి పోయి చికిత్స పొందుతూ మృతి చెందిన బీటెక్ విద్యార్థి బందెల అజయ్(18) అంత్యక్రియలు స్వగ్రామం కుభీర్ మండలం పార్డి(కే) గ్రామంలో శుక్రవారం జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి విద్యార్థులు, అభిమానులు వేలాదిగా తరలి రావడంతో గ్రామం జనసంద్రమైంది. గ్రామం నుంచి శ్మశాన వాటిక వరకు దారి పొడవునా తోటి విద్యార్థులు, మిత్రులు, ఆత్మీయులు తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆత్మీయుడిని కోల్పోయామంటూ రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించాయి. సర్పంచ్ ఆకుల గంగాధర్, వీడీసీ చైర్మన్ బందెల శంకర్, మాజీ సర్పంచ్‌లు మెంచు పోశెట్టి, వీఎస్ఎస్ మాజీ చైర్మన్ సింధే చంద్రశేఖర్ పటేల్, బందెల సత్యనారాయణ, విష్ణు పాల్గొన్నారు.

15 లీటర్ల గుడుంబా పట్టివేత

గుడిహత్నూర్, ఏప్రిల్19 : నేరడిగొండ తండాలో శుక్రవారం ఉదయం పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. 15 లీటర్ల గుడుంబా పట్టుకొని 90 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని ఎస్ఐ సయ్యద్ తెలిపారు.

ఎమ్మెల్యే శంకర్‌పై కోడ్ ఉల్లంఘన కేసు నమోదు

ఎదులాపురం, ఏప్రిల్ 19 : ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసును వన్‌టౌన్‌లో నమోదు చేసినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. శ్రీ రామనవమి పురస్కరించుకొని రాముడి చిత్రాలతో పాటు ఎమ్మెల్యే చిత్రం ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని, వీటిని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతి తీసుకోలేదని ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ వారు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గురుకుల పాఠశాలకు విద్యార్థులు ఎంపిక

బోథ్, ఏప్రిల్ 19 : గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల సోనాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. గురుకుల పాఠశాలకు బీ ఉషాప్రియ, వై రిషి తేజ, బీ తేజస్విని, ఎం నిహిత్ ఎంపికయ్యారు. విద్యార్థులను హెచ్‌ఎం మధుసూదన్, గ్రామస్తులు అభినందించారు.

మండల సమావేశం వాయిదా

సోన్, ఏప్రిల్ 19 : నిర్మల్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో గజానాన్ తెలిపారు. ప్రతి మూడు నెలలకోకసారి నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీలు హాజరుకాకపోవడంతో వాయిదా వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

మేడేను విజయవంతం చేయాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 19 : కార్మికుల హక్కుల కోసం మే 1వ తేదీన నిర్వహించే మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్మల్ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో నాయకులు రమేశ్, పద్మకుమారి, అనంత్‌రావు, గోపమ్మ పాల్గొన్నారు.

గుడిహత్నూర్, ఏప్రిల్ 19 : మేడే లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మోహితే మారుతి, రాజు, మహేందర్, రమేశ్, గంగన్న, జాకిర్, కేశవ్, ప్రమోద్, బాలాజీ పాల్గొన్నారు.

21న గురుకుల ప్రవేశ పరీక్ష

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 19 :తెలంగాణ రాష్ట్ర గురుకుల సొసైటీ ద్వారా నిర్వహించనున్న జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకన్న విద్యార్థులకు ఈ నెల 21వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ గంగాశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ కేంద్రంలో మొత్తం 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఉదయం 10 నుంయి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని వివరించారు. పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందు గానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 19: ప్రభుత్వం విడుదల చేస్తున్న జీవోలు కార్మిక వ్యతిరేకంగా ఉన్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి అన్నారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా శుక్రవారం నిర్మల్ సీడీపీవో నాగమణికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ల పెండింగ్ వేతనం వెంటనే మంజూరు చేయాలని, ఇటీవల విడుదల చేసిన జీవోను రద్దు చేయాలని, 30 రోజుల సమ్మె కాలపు జీతం ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు పద్మకుమారి, దయాసాగరి, గోపమ్మ, రమేశ్, అనంతరావు ఉన్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోజ్‌గార్ దివస్

నేరడిగొండ, ఏప్రిల్ 19 : మహాత్మాగాంధీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోజ్‌గార్ దివస్‌ను శుక్రవారం గుత్పాల గ్రామంలో నిర్వహించినట్లు ఎంపీడీవో రజ్వీర్ తెలిపారు. ప్రతి నెలా శుక్రవారం పని జరిగే ప్రదేశానికి వెళ్లి కూలీల సమక్షంలో అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీవో వసంత్‌రావ్, టీఏలు, ఎఫ్‌ఏలు , కూలీలు పాల్గొన్నారు.

బాసర అన్నదాన సత్రానికి రూ.లక్ష విరాళం

కుభీర్, ఏప్రిల్ 19 : ప్రసిద్ధ బాసర పుణ్యక్షేత్రంలో నూతనంగా నిర్మించబోయే మున్నూరు కాపు వసతి గృహం, నిత్యాన్నదాన సత్రం కోసం మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం తరపున రూ.1,00,116ను తాలూకా సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేశ్‌కు శుక్రవారం సంఘ సభ్యులు అందజేశారు. దీంతో పాటు నిగ్వ సంఘం తరపున రూ.51వేలు ఆయనకు అందజేశారు. సంఘం మండలాధ్యక్షుడు సిద్ధం వివేకానంద, కుభీర్, నిగ్వ గ్రామ సంఘాల అధ్యక్షులు చిమ్మన్ అరవింద్, దేవీదాస్, మాజీ సర్పంచ్‌లు విజయ్‌కుమార్, రాజు, చిమ్మన్ పోశెట్టి, పీరాజీ, ధర్మరాజ్, హన్మాండ్లు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్ పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో విద్యార్థులు ముందుకెళ్లాలి

మార్గదర్శక కార్యక్రమంలో విద్యార్థులతో వీసీ వెంకటరమణ

బాసర, ఏప్రిల్ 19 : విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని ఆర్జీయూకేటీ వీసీ వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆర్జీయూకేటీలో విద్యార్థి మార్గదర్శక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మార్గదర్శకం కోసం ఆధ్యాపకుడిని కేటాయించడం జరుగుతుందని, విద్యార్థులకు మార్గదర్శకత మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మహేశ్, కార్యక్రమ కోఆర్డినేటర్ అసోసియేట్ డీన్స్ డా.చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంఘాల నాయకుల సమావేశం


మాట్లాడుతున్న ఏపీవో పీటీజీ కుడిమేత మనోహర్

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 19 : మండల పరిషత్ కార్యాలయంలో ఏపీవో పీటీజీ కుడిమేత మనోహర్ శుక్రవారం ఆదివాసీ సంఘాల నాయకులతో అమరవీరుల సంస్మరణ దినోత్సవ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీరాపూర్ గ్రామ సమీపంలో శనివారం నిర్వహించే అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అమరవీరుల స్తూపం వద్ద చేపట్టే ఏర్పాట్లతో పాటు అమరవీరుల స్తూపానికి వేసే రంగు, తాగునీటి, నీడ సౌకర్యం, పూజల సామగ్రిపై చర్చించారు. ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అమరవీరుల స్తూపాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు కనక తుకారాం, ఆర్కా ఖమ్ము, మెస్రం నాగ్‌నాథ్, నాగోరావ్, మడావి ఇంద్రుపటేల్, సాగర్, మడావి భీంరావ్, కోరెంగా సుంకట్‌రావ్ పాల్గొన్నారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

బజార్‌హత్నూర్, ఏప్రిల్ 19 : ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు సౌకర్యాలు కల్పించాలని టెక్నికల్ అసిస్టెంట్ శంకర్ అన్నారు. శుక్రవారం కొల్హారి గ్రామ సమీపంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేపట్టాలని, జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పని కల్పించాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఉపాధి హామీ పనులతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.

రోడ్డుపై చెట్లు తొలగింపు

జేసీబీతో చెట్లను తొలగిస్తున్న నాయకులు

లోకేశ్వరం, ఏప్రిల్, 19: రాయపూర్ కాండ్లి నుంచి లోకేశ్వరానికి వెళ్లే రోడ్డుపై గురువారం అర్ధరాత్రి కురిసిన గాలివానతో చెట్లు విరిగిపడడంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం కలిగింది. బీఆర్‌ఎస్ యువ నాయకుడు సందీప్ జేసీబీ సహాయంతో చెట్లను రోడ్డుపై నుంచి తీయించారు.

జీపీ భవనం పరిశీలన


గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న ఈఈ భీంరావ్

నేరడిగొండ, ఏప్రిల్ 19 : సావర్‌గాం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఈఈ రాథోడ్ భీంరావ్ శుక్రవారం పరిశీలించారు. కొత్త గ్రామ పంచాయతీలకు కేసీఆర్ ప్రభుత్వం ఐటీడీఏ నుంచి మంజూరు చేసిన నిధులతో భవనాల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ఆయన వెంట మాజీసర్పంచ్ జాదవ్ కళ్యాణి మహేందర్, ఏఈ శేఖర్, నాయకులు జాదవ్ మహేందర్ ఉన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ సిబ్బంది

కుంటాల, ఏప్రిల్ 19 : కల్లూరు, పెంచికల్‌పాడ్, కుంటాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సెక్రటరీ నాగభూషణ్ , సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈఎంటీ పూజారి లక్ష్మణ్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

పూజారి లక్ష్మణ్

కుభీర్, ఏప్రిల్ 19 : కుభీర్ మండలం చాత గ్రామానికి చెందిన పూజారి లక్ష్మణ్ 108లో ఈఎంటీగా పని చేస్తున్నాడు. కాగా లక్ష్మణ్ సకాలంలో స్పందించి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడడంతో ఆయనకు 108 గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హైదరాబాద్ సంస్థ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డు ఈ నెల 22వ తేదీ సోమవారం జీవీకే ఈఎంఆర్ఐ రాష్ట్ర రాజధాని ప్రధాన కార్యాలయంలో ప్రధాన అధికారి ఎంఏ ఖాలీద్‌కు సర్టిఫికెట్, నగదు అవార్డును అందజేయనున్నారు. ఇటీవల లక్ష్మణ్ చాత గ్రామానికి చెందిన వాడేకర్ విఠల్‌కు గుండెపోటు వచ్చి అపస్మారక స్థితిలో ఉండగా సమాచారం అందుకున్న ఆయన ఘటనా స్థలానికి వెళ్లి సీపీఆర్ చేసి ప్రాణం కాపాడారు. దీంతో ఆయనను ఈఅవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు అభినందన

సోన్, ఏప్రిల్ 19: సోన్ మండలం న్యూవెల్మల్ బొప్పారం జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఇటీవల కథల సంపుటిని రాయగా డాక్టర్ సంపత్‌కుమార్ చదివి వారిని స్వయంగా అభినందించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి కథలను రాయడం సంతోషదాయకమని వీరి రచనలు ఇలాగే కొనసాగాలని రచనలో ఏదైనా సందేహం ఉంటే తనను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల అనుభవాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కథలు రాసేలా విద్యార్థులను ప్రోత్సాహించిన సంపుటి సంపాదకులు తెలుగు ఉపాధ్యాయుడు పోతన్న, ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్, సాయిరెడ్డి, సంపూర్ణ పాల్గొన్నారు.

ప్రతి కూలీకి పని కల్పించాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పించాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. ఈజీఎస్ ప్రాముఖ్యత, దాని విజయాల గురించి వివరించారు. కార్యక్రమంలో టీఏ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

నార్నూర్, ఏప్రిల్19 : ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించే పనులు సద్వినియోగం చేసుకోవాలని ఈజీఎస్ ఏపీవో జాదవ్ సురేశ్ అన్నారు. శుక్రవారం గంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రోజ్‌గార్ దివస్ గ్రామ సభను నిర్వహించారు. ఉపాధిహామీ పథకం ద్వారా కల్పించే పనులు వివరించారు. ఇక్కడ టెక్నికల్ అసిస్టెంట్ జాదవ్ కైలాస్, సిబ్బంది ఉన్నారు.

మిషన్ భగీరథ నీరు అందేవిధంగా చూడాలి

గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేకాధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

సోన్, ఏప్రిల్ 19 : వేసవి నేపథ్యంలో ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని నిర్మల్ జిల్లా ప్రత్యేకాధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శుక్రవారం సోన్ మండలం గంజాల్ గ్రామంలోని అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్‌తో కలిసి సందర్శించారు. గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు తాగుతున్నారా లేదా అని అడిగితే గ్రామస్తులు తాగుతున్నామని జిల్లా ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో లికేజీలుంటే వాటిని మరమ్మతులు చేయాలన్నారు. అదే విధంగా క్లోరినేషన్ చేసి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. ఎక్కడైనా నీటి కొరత ఉంటే తక్షణమే సమస్యను పరిష్కరించి నీటిని అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటి పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఎల్‌పీవో రమేశ్, ఎంపీడీవో సురేశ్, ఎంపీవో కలీం, మిషన్ భగీరథ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి సృజిత్, మాజీ సర్పంచ్ లావణ్య నవీన్ ఉన్నారు.

ట్యూటర్లకే ఓపెన్ విధులు ఇవ్వాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 19 : ఈ నెల 25 నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి ఓపెన్ పరీక్షల్లో ట్యూటర్లకే ఇన్విలేషన్ విధులు ఇవ్వాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రాజేశ్‌నాయక్ కోరారు. శుక్రవారం నిర్మల్‌లో సంఘం అధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ విషయాన్ని జిల్లా విద్యశాఖ, కలెక్టర్‌కు విన్నవించడం జరిగిందని తప్పకుండా పరిశీలన చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘం నాయకులు క్రాంతికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.